Regd. No H. NL 18

50th Year of Publication — స్వర్ణోత్సవ సంవత్సరం

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 25-7-1980

B. A/B. Com
(Direct Final)
S. S. C. పాసయినవారు, Inter పాసయినవారు B. A/B. Com (Final) కు అర్హులు. ఏ విద్యార్హత లేనివారు Andhra University B.A/B.Com లకు అపీర్ కావచ్చు. Postal Tuition కలదు. వివరములకు మీ అడ్రసు వ్రాసిన ఒక కవరుకు 30 పై. స్టాంపులంటించి పంపండి.
RAJU TUTORIALS
H. O. Near V. R. College
B. O. Opp. Fish Market,
Nellore - Phone : 1843

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 30

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 849
Rtn. డి. సి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టులు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

## పరిశీలకుని నియామకం ఏ పరిణామాన్ని సూచిస్తుంది?

### సద్దుమణిగి సెలపోసిన మంత్రివర్గ సంక్షోభం

నాయకత్వం విషయంలో అనుకూల ప్రతికూలతల పరిశీలనకు ప్రధాని ప్రతినిధిగా శ్రీ భీష్మనారాయణసింగ్ నియామకం, అధికార వర్గానికి సంబంధించినంత వరకు కథలర్థం తిరిగినట్లయింది.

పరిశీలకుని నియామకం విషయం ముఖ్యమంత్రి చెన్నారెడ్డివర్గానికి ముందుగా తెలిసినట్లులేదు: అందువల్లనే వారిలో సంభ్రమాశ్చర్యాలు కల్గించింది. అసమ్మతి వర్గానికిమాత్రం ఇదికొత్తకాదు. పరిశీలకుడుగా ఎవరు నియమింపబడేది తెలియదుకాని, పరిశీలకుని నియామకం జరుగుతుందనేది మాత్రం వారికి తెలుసు. భీష్మనారాయణ సింగ్ నియామకానికి మూడురోజుల ముందు అసమ్మతివర్గానికి చెందిన ఒక మంత్రి చెప్పారు-ఒకరో ఇద్దరో పరిశీలకులు నియమింపబడబోతున్నట్లు. 28తేది లోగా వారి నివేదిక అందితే, తుదినిర్ణయం గైకొనబడుతుందని ఆయనన్నారు. ఈ పాటికే పరిశీలకులు హైదరాబాదుకు వచ్చి వున్నారేమోననికూడా ఆమంత్రి చెప్పి ఉన్నాడు. పరిశీలకుని నియామకం ఢిల్లీకి పోయి ఇందిరాగాంధీతో గంటసేపు మాట్లాడి 'సంతృప్తి'తో తిరిగివచ్చిన ముఖ్యమంత్రికి తెలియకపోవడం; అసమ్మతీయులకు ముందుగానే తెలియడం నాయకత్వ సంక్షోభం విషయంలో కేంద్రం వైఖరికి ఒకసూచన అనే వ్యాఖ్య హైదరాబాదు రాజకీయవర్గాలలో వినిపిస్తున్నది.

పరిశీలకుని నియామకంముఖ్యమంత్రికి కాని, ఆయన వర్గీయులకు కాని విస్మయాన్ని, కోపాన్ని కల్గించడం సహజం. ఇందిరాగాంధీతో సంప్రతింపులు జరిపి వచ్చిన తర్వాత, చెన్నారెడ్డిగారు, ధైర్యంగా, నిబ్బరంగా వుండినారు తన పదవికి ప్రమాదంలేదనే నమ్మకంలో వుండినారు. నాయకత్వం విషయంలో మార్పు వుండదని ప్రధాని తనతో చెప్పినట్లు చెన్నారెడ్డిగారు ప్రకటించారుకూడా. అటువంటి సమయంలో పరిశీలకుని నియామకమంటే, నాయకత్వ సమస్యపై ప్రధాని ఒక నిశ్చితాభిప్రాయానికి రాలేదనేది స్పష్టమేగదా! నాయకుడుగా తానే కొనసాగుతానని చెప్పుకున్న చెన్నారెడ్డి

—కొంద 12వ పేజీలో

## ప్రత్యేకాహ్వానం



రాఘవ సినీ కాంప్లెక్స్‌వారి త్రిభువనసుందరమైన కృష్ణ... కావేరి... కళ్యాణి థియేటర్ల ప్రారంభోత్సవం

### 27-7-80 తేది ఉదయం 10 గంటలకు జరుగుతుంది.

అందరికీ ఆహ్వానాలు పంపాము. వారందరికి ఇది ప్రత్యేక ఆహ్వానం.

రాఘవ సినీ కాంప్లెక్స్ ప్రారంభకులు :- శ్రీ విఠల్ మల్లయ (మెక్‌డొవెల్ అండ్ కంపెనీ - మద్రాసు)

సభాధ్యక్షులు :- శ్రీ రేబాల దశరథరామరెడ్డి (ఆంధ్ర శాసనసభ మాజీ స్పీకర్)

**కృష్ణ**
ప్రారంభకులు :
డాక్టర్ ఎన్. టి. రామారావు
ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ :
శ్రీ డి. వి. ఎస్. రాజు
(ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు)
తెరావిష్కరణ :
శ్రీ టి. మునిరత్నం ఐ. ఎ. ఎస్.
(జిల్లా కలెక్టరు, నెల్లూరు)

**కావేరి**
ప్రారంభకులు :
శ్రీ ఎమ్. జనార్ధనరెడ్డి
(ఆంధ్రప్రదేశ్ రెవిన్యూశాఖామాత్యులు)
ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ :
శ్రీ దాసరి నారాయణరావు
(ఎస్. ఐ. టి. ఎస్. డి. అసోసియేషన్ అధ్యక్షులు)
తెరావిష్కరణ :
శ్రీ ఎం. వి. భాస్కరన్ ఐ. పి. ఎస్.
(డి. ఐ. జి. ఆఫ్ పోలీసు, గుంటూరు)

**కళ్యాణి**
ప్రారంభకులు :
డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి
(ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్)
ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ :
శ్రీ ఎం. ఎస్. రెడ్డి
(తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షులు)
తెరావిష్కరణ :
శ్రీ జి. రామచంద్రారెడ్డి
(మునిసిపల్ కమీషనరు, నెల్లూరు)

మేనేజింగ్ పార్ట్‌నర్స్ : మాగుంట సుబ్బరామరెడ్డి — సుధాకరరెడ్డి — శ్రీనివాసులురెడ్డి



**Pride of Andhra Pradesh**

*Our Hearty*

*Congratulations To*

*Magunta Subbarama Reddy * Magunta Sudhakar Reddy*

*Magunta Sreenivasulu Reddy*

For their Successful completioner of

# Raghava Cine Complex

The only three in one A.C. Complex in Andhra Pradesh.

**- Siddavarapu Madhusudhana Reddy,**
[BROTHER-IN-LAW]

**Suhasini**
[SISTER]

Marriages are certainly not made in Studios!

# శ్రీదేవిని పెళ్ళాడాలనుందా?

మా మద్రాసు సినీ ప్రతినిధి
'పాదుషా'

నాలుగురోజుల క్రితం 'అమీర్కాన్తు' పాఠకుల ప్రశ్నలు మూటాష్టంగా ఒక విచిత్రమైన ఉత్తరం కనిపించింది. నెల్లూరు జిల్లాకు చెందిన ఒక పాఠకుడు రాసిన వుత్తరం అది. "శ్రీదేవిని పెళ్ళిచేసుకో దలచినాను. మీ అభిప్రాయమేమిటి?" అని. చదవగానే నవ్వొచ్చింది. ఆ అమాయక పాఠకుడిమీద జాలికలిగింది.

సినిమాతారలని పెళ్ళిచేసుకుంటే, సినిమాలలోవలె యుగళగీతాలు పాడుకుంటూ, వానపాటలలో ఒళ్ళుతడుపుకుంటూ, లాలీపు మల్లెపూలతో అలంకరించిన పందిరి మంచాలమీద సుఖపడిపోవచ్చునని చాలామంది అనుకుంటున్నట్లే ఈ మిత్రుడు కూడా అనుకొంటున్నారు.

వ్యక్తిగతజీవితంలో తారలు కూడా మామూలు మనుషులే. వాళ్ళ సమస్యలు వాళ్ళకుంటాయి. ఈ అమాయకులూహిస్తున్నట్లు సినిమాతారల జీవితాలు ముళ్ళులేని పూలే అయితే కోథ, లక్ష్మీశ్రీ అలా ఉరివేసుకుని బలవంతపు చావులు చచ్చివుండరు.

శ్రీదేవిని పెళ్ళిచేసుకోగోరుతున్న అభిమానులు వేలసంఖ్యలోనే వుంటారు. ఈ విషయం మా దసికొండ హనుమంతరావుగారికిచెపితే, "శ్రీదేవిని చేసుకోడానికి నాక్కూడా ఏమీ అభ్యంతరంలేదు. అంత ఆస్తి, అంత అందమూ ఎవరికిమాత్రం చేదు?" అన్నారు అరవై పైబడిన దసికొండ నవ్వుతూ, వరుగెడుతున్న కారులోంచి రోడ్డుపక్కనున్న "గురు" హోర్డింగ్‌లో నవిటలేని శ్రీదేవిని చూచి నవ్వుతూ!

ఎవరికిష్టమైనవారిని వారు చేసుకోవచ్చు, ఎదుటివారికికూడా యిష్టమైతే. సినిమాతారలతో పెళ్ళి అంటే డబ్బుతోపని. చాలాఖరీదైన వ్యవహారం. ఏ మీ లేని అనామకుడిని "స్వయంవరించి"న సినిమానటిని గురించి మీరెక్కడైనా విన్నారా?

ఈనాటి కుర్రవాళ్ళు యిటువంటి కలలెందుకు కంటారో తెలియదు. సినిమాతారలు ఆకాశతారకలు. అందరికీ అందుబాటులో వుండరు. నాకు ఉత్తరం రాసిన సోదరుడు డబ్బుగలవాడై, లక్షలకొద్దీ ఆస్తికి స్వతంత్రుడైన యజమాని అయివుంటే సినిమాతారలు అతని దరఖాస్తును పరిశీలిస్తారేమో! అదీ పెళ్ళికికాదు.

శ్రీదేవికి యిప్పట్లో పెళ్ళిచేసుకొనే ఆలోచనలేదు. ఆమె యింకా చాలామంది యితర తారలలాగే తల్లిదండ్రులచాటుపిల్ల. ఇటువంటి ఉత్తరాలు ఆమెకి రోజుకువెన్ని వస్తుంటాయో లెక్కకట్టలేము.

ఆ సినిమాతారలమీద శారీరక వ్యామోహం పెంచుకునే మిత్రులు వాస్తవిక ప్రపంచంలో కాలూని లేవక్కే. పెళ్ళిచేసుకుంటామని ఆంధ్రదేశంనుంచి వచ్చేవారికోసం సినిమాతారలు మద్రాసు పాండీబజారులో జాయింటికి నిలిచివున్నారనుకుంటే అది పొరపాటు. వాళ్ళకి షూటింగు ఒత్తిడిలో కాసేపు కన్నుమూయడానికికూడా తీరికవుండదు.

ఒకపెద్దతార పొందుకోసం పరితపించి, పదెకరాలపొలం అమ్మి, యూనివర్శిటీ చదువుకొచ్చి, ఆమె కథానాయికగా సినిమా మొదలుపెట్టి, తెచ్చిన డబ్బుకాస్తా అయిపోయాక అసలువిషయం చెప్పాకట ఆ పెద్దమనిషి. "ఈవిషయం ముందేచెపితే షాటుక వేయు ఆలోచనేవుండేవాడినికదా" అన్నాడట ఆ తార!

కమక సితారలను వివాహం చేసుకోవాలని యిలా ఆలోచించకండి. సినిమా తారలతో పెళ్ళిళ్ళు సాధారణంగా యాక్సిడెంట్స్! శ్రీదేవినివచ్చినమగవాళ్లుంటారా; శ్రీదేవికి నచ్చడం ముఖ్యం. ఆమెకు నచ్చిన మగవాళ్ళుకూడా ఉండవచ్చు. ఆ లిస్టులోంచి తనకి అవసరమైనప్పుడు ఒకరినిభర్తగా ఎన్నుకునేస్వేచ్ఛ ఆమెకో, ఆమెతల్లిదండ్రులకోవుంది! మీరిలా వెంటపడి ప్రయోజనంలేదు.

నాకు ఉత్తరంరాసిన పాఠకుడు శ్రీదేవి ఆయనకోసం ఎదురుచూస్తూ కూర్చున్నట్లు, తనే నా అభిప్రాయంకోసం ఆలోచిస్తున్నట్లు రాశాడు. ఒక్క శ్రీదేవిని గురించే కాదు, యే తారని గురించికూడా యిలా చౌకబారుగా, తేలికగా ఆలోచించడంతప్పు. ఒకరి వ్యక్తిగత విషయాలలో 'జొరబడే' హక్కు మరొకరికిలేదు. తారలది మరొక ప్రపంచం. వాళ్ళ పెళ్ళిళ్ళు, వాళ్ళ జీవితాలు, వాళ్ళ బాధలూ వాళ్ళవి. మేరేజెస్ ఆర్ మేడిన్ హెవెన్ కాదో కాని, దె ఆర్ సర్టెన్లీ నాట్ మేడిన్ స్టూడియోస్!

## బాపు, సోమయాజులుతో 'రామాయణ త్యాగరాజు'

ఈనెల 12 న నవతా కృష్ణంరాజుగారు పెరుపులాతీసుకున్న నిర్ణయంతో మరొక ఉత్తమ తెలుగుచిత్రం వస్తున్నదనే వార్తంటీ లభించింది తెలుగుదేశానికి. ముళ్ళపూడి వెంకటరమణ రచయితగా, బాపు దర్శకుడుగా నిర్మించబడే రంగుల "రామాయణ త్యాగరాజు" లో త్యాగయ్యగా జె. వి. సోమయాజులు (శంకరాభరణం ఫేం అని యింకా రాయాలా?) నటిస్తారు. ఇతర వివరాలు త్వరలోనే తెలుస్తాయి.

## నలుగురు నాయికలతో ఎన్. టి. ఆర్.

తిరుపతి ఇంటర్నేషనల్ పతాకంతో కె. విద్యాసాగర్ నిర్మిస్తున్న భారీ కలర్ చిత్రానికి "ప్రేమసింహాసనం" పేరు ఖాయ

—కొరవ 11వ పేజీలో

# ప్రశ్నోత్తరావళి

జక్కులం కోటేశ్వరరావు కొవ్వూరు

ప్ర. చిరంజీవి, మురళి చిరునామాలు?

జ: చిరంజీవి 11, విజయరాఘవాచారి రోడ్ మద్రాసు-600017 మురళి, 17, హిందీ ప్రచారసభ స్ట్రీట్, మద్రాసు-600017

సి. ఎస్. మురళీకృష్ణ నాయుడుపేట

ప్ర: కృష్ణ, జయసుధ కలిసి నటించలేదు ఎందుకని?

జ: కాలం కలిసిరాక,

ప్ర: 'రంగూన్ రౌడీ'లో జయప్రద ఒకపాట పాడిందట నిజమా?

జ: జయసుధ బాగా పాడగలదని తెలుసు కానీ జయప్రద సంగీతప్రజ్ఞ నాకు బొత్తిగా తెలీదు. జయప్రద 'రంగూన్ రౌడీ'లో పాడినట్లు ఎక్కడా వినలేదు.

వి. శ్రీమన్నారాయణ ఆత్మకూరు

ప్ర: వేటూరి గీతాలు మహదేవన్ సంగీతంలో వున్నంత మధురంగా చక్రవర్తి సంగీతంతో వుండవెందుకని?

జ: మీరు కోరుకున్న ఆ 'మాధుర్యం' యే బాపతోకానీ, వేటూరి, 'యమగోల' వంటి చిత్రాలపాటలు దుమ్ము దులిపేయి కదా!

గిరి. శ్రీధర్‌నాయుడు రాపూరు

ప్ర: మంచి చిత్రాలకు ప్రేక్షకుల ఆదరణ లభించదనే నిర్మాతల అభిప్రాయాన్ని తలక్రిందులు చేసింది 'శంకరాభరణం' మీరేమంటారు?

> ### ప్రశ్నోత్తరావళి
> పాఠకులు తమ ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.
> పాదుషా
> 17, LAXMI COLONY
> T. NAGAR
> MADRAS-600 017

జ: నిర్మాతల అభిప్రాయం అది అవునో కాదో తెలీదుకానీ, దారా కృష్ణయ్య, స్నేహం, గోరంత దీపం వంటి చిత్రాలు రావూరులో ఎన్నిరోజు లాడాయి? అవి మంచి చిత్రాలుకావా?

కె. వి. రమణారావు చిలకలూరిపేట


ప్ర: కొత్తతరం సినిమా హీరోయిన్ ఎవరు?

జ: సుహాసిని అనే తమిళనటి.

—కొరవ 11వ పేజీలో


కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, శక్తి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షించబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత, ఇండో నేషనల్.

## Hearty Welcome

TO
Krishna, Kaveri, Kalyani

SAINATHAN & CO.
BABU ELECTRONICS
NELLORE
PHONE: 78, 1212



## అప్సరా లాడ్జి

(పాత లలితా లాడ్జి)
మధ్యపతివారివీధి — నెల్లూరు

### 30-7-80 తేది ప్రారంభం

కొత్త మేనేజిమెంటుతో, కొత్త అలంకరణలతో ముస్తాబై, మీకు అనుకూలమైన రేట్లతో రూములు, స్పెషల్ మంచములు, మరికొన్ని మంచములు కలిగి, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు అనుకూలమైన రేట్లతో నెలవారుగంకు కూడా రూములు బాడుగకు యివ్వబడును.

ఒక్కసారి మా లాడ్జిలో బసచేసిన
మా ప్రత్యేకత తమకే తెలియగలదు

ఆర్గనైజరు,
ఎం. వి. రమణయ్య
హోటల్ బహోట





27-7-80 తేది ఆదివారం
నెలూరులో ప్రారంభోత్సవమునకు
నూతన శోభలతో, ప్రజల అదరాభిమానాలు
అందుకొనబోతున్న

రాఘవ కృష్ణా (ఏ.సి.)
సినీ కావేరి (ఏ.సి.)
కాంప్లెక్స్ కళ్యాణి (ఏ.సి.)

వారికి
మా శుభాకాంక్షలు

అలైడ్ ప్రింటర్స్ & బైండర్స్ — బి. శివకుమార్
శిఖరంవారివీధి - నెల్లూరు. — బి. అశోక్ కుమార్


# జనవాణి

[3వ పేజీ కొరవ]

పెంచారు: రెండు సార్లు పెంచారు. ప్రజలు మౌనంగా భరించారు. మరొకసారి పెంచబోతున్నారు. ఐనా ప్రజలలో కదలిక లేదు ఇది అన్యాయం, అక్రమం అని ప్రతి ఒక్కరూ భావిస్తున్నారు. బాధపడుతున్నారు. ఐతే గొంతెత్తి చెప్పేవారు లేరు; ఎలుగెత్తి చాటేవారు లేరు. ఏదో ఒక రాజకీయపార్టీ చేపట్టి నిర్వహించాల్సిన ఆందోళన కాదిది ప్రజలలో చైతన్యం కల్గాలి; కదలిక రావాలి. అందుకు విద్యాసంస్థలు కృషిచేయాలి. ఇప్పటికే కొన్ని విద్యార్థి సంఘాలు బస్సు ఛార్జీల పెంపుదలపట్ల తమ నిరసన వ్యక్తం చేశాయి. ఐతే ఇది ఒక్క విద్యార్థుల సమస్యమాత్రమే కాదు, అందరికీ సంబంధించిన సమస్య కాబట్టి అందరూ కలిసి ప్రభుత్వం ఈ పెంపుదల ప్రతిపాదనను విరమించుకునేందుకు పోరాడాలి. అందులో అన్నిపార్టీలు, అన్ని వర్గాలు, అన్ని సంస్థలు చేయికలపాలి.

ముంగమూరు — ఏలూరు ప్రభాకరరెడ్డి

## దేవుడంకెలా?

విద్యుచ్ఛక్తి కార్యాలయం ప్రతిమీటరుకూ ఒక కార్డుపెట్టి రీడింగ్ నోట్ చేసేటప్పుడు అందులో కూడా వ్రాసే పద్ధతి ప్రవేశపెడితే బాగుంటుంది. రీడింగ్ నోట్ చేసేవాళ్ళు ప్రతినెలా వచ్చి నోట్ చేస్తున్నారా, లేక యింట్లో కూర్చొని దేవుడంకెలు వేస్తున్నారా అనే సందేహం కల్గుతూంది.

మా సర్వీస్ నెం 6600 అయితే అందులో మునుపటినెలలో నేను రీడింగ్ నోట్ చేసిచూస్తే 14 యూనిట్లు వచ్చింది. వాళ్ళు నోట్ చేసేసరికి 21 యూనిట్లయింది. ఇటువంటివి ఇంకెన్ని వున్నాయో. ప్రతి మీటరుకూ ఒక కార్డు పెడితే ఈ అన్యాయం జరగడానికి అవకాశం వుండదు. నోటీసుల్లో ముందునెల రీడింగ్, ప్రస్తుతపు రీడింగ్ - రెండ్నీ వివరంగా వ్రాస్తే బాగుంటుంది.

నెల్లూరు — పంట మస్తాన్‌రెడ్డి

## వాకాటి వీరారెడ్డిసత్రం- నెల్లూరుకు అన్యాయం!

వైద్యంకోసం మద్రాసువెళ్ళే నెల్లూరీయుల కోసం స్థాపించిన వాకాటి వీరారెడ్డి సత్రం ఈనాడు నెల్లూరుకు కాకుండా పోవడం బాధకలిగిస్తూంది. అనాడు అది నెల్లూరువారికోసమే నిర్మించబడింది. నగరానికి నడిబొడ్డున అనరగిన రాయపేటలో, అందరికీ అందుబాటులో సౌకర్యవంతంగా నిర్మించారు. వైద్యంకోసం నెలాగలాలు మద్రాసులో వుండవలసివచ్చేవారికి ఆ సత్రం ఎంతో అనుకూలంగా వుండేది. ఆర్. ఎల్. రెడ్డిగారు ఈ సత్రం విషయంపై ఎంతో శ్రద్ధవహించారు. ఎందరో నెల్లూరు దాతలు గదులు నిర్మించడానికి ఉదారంగా విరాళాలిచ్చారు. ఆర్. ఎల్. రెడ్డిగారి ఆధ్వర్యంలో సత్రం చక్కగా జరుగుతుండేది.

కానీ ఏ ఉద్దేశంతోనో ఆర్. ఎల్. రెడ్డిగారు 25 లక్షలుచేసే ఈ ఆస్తిని, తిరుపతి దేవస్థానంవారికి అప్పగించారు. టి.టి.డి.కి అప్పగించడంలో కొన్ని షరతులు పెట్టారని, సత్రంలో మునుపటిమాదిర్నే దాతలను, నెల్లూరీయులకు వసతి కల్పిస్తుండాలనే నిబంధనను వారు అంగీకరించిన మీదటనే సంస్థను వారికి స్వాధీనంచేశారని విన్నాము.

కానీ ఇప్పుడు షరతులేమైపోయాయో తెలియదు. అంతపెద్ద సత్రంలో నెల్లూరువారికి నాలుగైదు గదులకన్నా ఏ కుప్ప యివ్వడంలేదు. పైగా, పాత భవనంలో మద్రాసులోని టి. టి. డి లో పనిచేసే ఉద్యోగులు కాపురాలు పెట్టారు. కొత్త భవనంలో పన్నెండు గదులకు తాళాలు వేశారు. అవి తిరుపతినుంచి వచ్చే దేవస్థానం అధికారులకోసం ప్రత్యేకించారట. ఎప్పుడో రాబోయేవారికోసం గదులకు తాళాలు వేసిపెట్టడమేమిటి? ఇప్పుడు వచ్చినవారికి గదులులేవని చెప్పడమేమిటి?

గదికావాలంటే ఇరవైరోజులు ముందే డాక్టర్ సర్టిఫికేట్‌తో దరఖాస్తు పంపుకోవాలి. జబ్బుచేయబోతుందని ఇరవై రోజులు ముందే యోగదృష్టితో తెల్సుకోవాలని వారి ఉద్దేశం కాబోలు. దాతలకు కూడా ఇదేనిబంధనట. దాతలనే ఇలా చూస్తుంటే, ఇక సామాన్యులగతేమిటో ఊహించుకోండి. టి. టి. డి. అధికారులు మాత్రం చిల్లిగవ్వ అయినా చెల్లించకుండా గదులు వాడుకుంటున్నారు. పోస్తుకరిచి సోకాకరిచి అన్నట్లుంది ఈ సత్రం వ్యవహారం.

టి. టి. డి. వారేదో ఈ సత్రాన్ని అభివృద్ధిచేస్తారని కొత్తభవనాలుకట్టిస్తారని అన్నారు కానీ ఇంతదాకా అలాటికేదేలేదు. ఆర్. ఎల్. రెడ్డిగారు మంచిఉద్దేశంతోనే సత్రాన్ని టి. టి. డి. కి అప్పగించి వుండవచ్చు. కానీ ఇప్పుడది నెల్లూరువారికి తీరని అన్యాయంగా తయారైంది. ఈవిషయం ఆర్. ఎల్. రెడ్డిగారు, ఇతరదాతలు పునరాలోచించి, తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

నెల్లూరు — దువ్వూరు చంద్రశేఖరరెడ్డి

## మేము—మీరు

(3 పేజీ కొరవ)

వీటిపెట్టుకుంటే, రైతులకు ఎంతోమేలు జరుగుతుంది.

మొలగనూరు — బి. వెంకటకృష్ణారెడ్డి

★


Admissions going on for

| B.SC. | INTER | S.S.C |
|---|---|---|
| Maths/Phy. | Oct /Nov. | March |

Coaching Classes Ambitious students will be thoroughly prepared for 1981 entrance exams and Talent Search Test from now on besides regular coaching.
Join now.

**Sri Vani Tutorials**
COLLEGE,
21-46, Balaji Nagar, Nellore-2
Principal: D. V. RAU, M.A.,M.Sc.,



సింహపురి నగరానికే వన్నెతెచ్చిన
కృష్ణ, కావేరి, కళ్యాణి
నిర్మాతలు, మంచికి మారుపేరైన మాగుంట సోదరులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

అందానికి మారుపేరైన రంభ, ఊర్వశి, మేనకలను మించి అందంగా

కృష్ణ, కావేరి, కళ్యాణి

నెరోలాక్

రంగులతో తీర్చిదిద్దబడినవని తెలుపుటకు మేము
ఎంతో సంతోషిస్తున్నాము.

శ్రీ వెంకటరమణా పెయింట్స్ స్టోర్సు
సంతపేట - నెల్లూరు — ఫోన్ : 1415

★★★ నెరోలాక్ వాడండి - ఆనందాన్ని పొందండి ★★★

Painting Contractor : AMBER - MADRAS

# పరిశీలకుని నియామకం [మొదటిపేజి తరువాయి]

ఇది నిజంగా అవమానకరమే. అందువల్ల పరిశీలకుని నియామకం ముఖ్యమంత్రి వర్గంలో సహజంగా కలవరాన్ని కల్గించి తీరుతుంది.

శీవ్మనారాయణసింగ్ నియామకం ఏమి సూచిస్తుందీ అంటే నాయకత్వ మార్పు నేననేది సుస్పష్టమని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. చెన్నారెడ్డినే కొనసాగించే వుద్దేశం ప్రధానికి వుంటే, ఇక పరిశీలన గిరిశీలన అవసరం ఏముంది? అసమ్మతివాదుల సంతృప్తికొరకు పరిశీలకుణ్ణి నియమించి వుండవచ్చునని. పరిశీలకుని తతంగం జరిపినట్లు జరిపి, వర్కింగా చెన్నారెడ్డి నాయకత్వాన్నే కాయవచ్చునని ముఖ్యమంత్రి వర్గీయుల ఆశ. ఇది కేవలం భ్రమ అని అసమ్మతివర్గ ప్రతినిధుల వ్యాఖ్య.

నాయకత్వం విషయంలో ప్రధాని వైఖరి తనకు అనుకూలంగా వున్నదని చెన్నారెడ్డి గారు అర్థం చేసుకున్నారుకాని, అనాటి ఢిల్లీ వార్తలుమాత్రం దానికి అనుగుణంగా లేవు. ఈ విషయంలో ప్రధాని ఇంకా ఇద మిత్థమైన నిర్ణయానికి రాలేదని 'హిందూ'లో శ్రీ జి. కె. రెడ్డి వ్రాశారు. 35 నిమిషాలపాటు చెన్నారెడ్డిగారు చెప్పుతున్నదంతా ఇందిరాగాంధీ ఓపిగ్గా విన్నది అని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' వ్రాసింది. అంతే వినడమేకాని, ఆమె ఏమీ పలకలేదన్న మాట. అంటే ఆమె దొరణిని చెన్నారెడ్డి గారు పొరపాటుగా అర్థం చేసుకున్నారన్న మాట.

దాని సంగతి ఎలాపోయినా, ముఖ్యమంత్రి-అసమ్మతి వర్గీయుల మధ్య సామరస్యమనేది అసాధ్యమని, అనూహ్యమని మనం అనుకోవడమేకాదు, ఢిల్లీ రాజకీయ వర్గాలకూడా అవిధంగానే అభిప్రాయ పడుతున్నాయి. ఇరువర్గాలమధ్య సంబంధాలు అంతగా చెడిపోయాయి. శాసనసభ్యుల విషయం పోనీండి: రాజీనామా ఇచ్చిన వర్నాలుగు మంది మంత్రులు చెన్నారెడ్డితో సర్దుబాటు కావడం సాధ్యమా? చెన్నారెడ్డి మంత్రివర్గంలో సభ్యులుగా వున్నందుకు సిగ్గుపడుతున్నామని వ్రాసుకున్న మంత్రులు, సిగ్గుంటే మళ్ళీ ఆయనతో సర్దుబాటు అవుతారా? తనను ఇంతగా అవమానించిన సంక్షోభం సృష్టించినవారిని తన సహచరులుగా చెన్నారెడ్డి కొనసాగించుకోగలరా? అంతే కాదు, పి. వి. నరసింహారావు కేంద్రంలోని నలుగురు కేంద్రమంత్రులు బహిరంగంగా ఒక వైఖరి వహించారు; మంత్రులను, శాసన సభ్యులను నమ్మించి వీధికీలాగారు; ఇప్పుడు సామరస్యమంటే వారి ప్రతిష్ఠ మాటేమిటి? వారు వూరుకుంటారా? సామరస్యమంటే ఇన్ని చిక్కులున్నాయి.

రాజీనామా ఇచ్చిన అసమ్మతి మంత్రులను తొలగించి, కొత్తవారితో మంత్రివర్గాన్ని పునర్నిర్మించుకునే స్వేచ్ఛను ముఖ్యమంత్రికిస్తేనంటే, సంక్షోభం సులభంగా పరిష్కారమవుతుంది. అటువంటి స్వేచ్ఛనిస్తేనంటే, పరిస్థితి ఇంతవిషమించేవరకు ప్రధాని ఎందుకు వూరుకుంటుంది అనేది అందరూ అడుగుతున్న ప్రశ్న. ఢిల్లీలోని పరిశీలకులకు కూడా అర్థంకాని ప్రశ్నే దేనని 'హిందూ'లో జి.కె. రెడ్డి అంటున్నారు. అంటే ఇందిరా గాంధీ ఒకనిర్ణయానికివచ్చే. సంక్షోభ సృష్టికి, దాని సంక్లిష్టతకు ఆమె మౌనం వహించిందని అర్థం. అన్నిపరిస్థితులు, అన్ని పరిణామాలు నాయకత్వమార్పునే సూచిస్తున్నాయని పరిశీలకుల దృఢమైన అభిప్రాయం. పరిశీలకుని నియామకం కాని, మరొకటికాని అందుకు జరుగుతున్న తంతేనని వారి అభిప్రాయం.

చెన్నారెడ్డిగారు రాజీనామా లేఖను సమర్పించిన తర్వాతనే ప్రధాని ఆయనతో మాట్లాడిందని అసమ్మతీయులు ఎల్లగుర్తి చెప్తున్నారు. అది వాస్తవంగా కనపడటం లేదు. ఇటువంటి విషయాల్లో ఇందిరాగాంధీ ఎప్పుడూ నేరుగా అనుకూలంగాకాని, ప్రతికూలంగా కాని చెప్పదంటారు. ఆమె సాధారణంగా పేరుచెప్పి ఇంకొకర్ని చూడమంటుంది, అసలు వార్తను ఆయన చెవిని వేస్తారు. గతంలో బ్రహ్మానందరెడ్డి విషయంలో కాని, మరొకరి విషయంలో కాని జరిగిందంతే, రాజీనామా లేఖను చేతబట్టు కొని, తర్వాత తన నిర్ణయాన్ని ప్రకటించడం కూడా ఆమెకు అలవాటట. చెన్నారెడ్డి విషయంలో మాత్రం భిన్నంగా ఎందుకు వ్యవహరిస్తుంది అని అసమ్మతీయుల వాదం.

ఏమైతేనేమి, చెన్నారెడ్డి పోవడం ఖాయమనేది ప్రతికూలురు చెప్పడమేకాదు, అనుకూలురుకూడా రహస్యంగా అంగీకరిస్తున్నారు చెన్నారెడ్డి పోతే, కొత్త నాయకులెవరు? శీవ్మనారాయణసింగ్ పరిశీలన ముఖ్యంగా ఈ విషయంలోనే వుంటుందని కొందరి వూహ. కాని అది పరిశీలనాంశంకాదని, ప్రధాని నిర్ణయాంశమేనని విషయజ్ఞులమాట. అది తెలిసిన సంగతే. ఆమె ఎవరిపేరు చెప్తుందీ ముందుగా ఎవ్వరూ వూహించలేరు! అది తెలుసున్నవారుమాత్రం దగాకు తక్కువ లేరు. వారిలో ఆమె దృష్టి ఎవరిమీద వుందో, ఆ అదృష్టవంతులెవరో మరి! కొత్త నాయకత్వాన్నిగూర్చి వూహాగానాలకు ఇది సమయంకాదుగూడా! ★

## కొనకూడదు

22.7.80 తేది ఆంధ్ర బ్యాంకి బ్రాంచి రోడ్డు వద్ద పెట్టివుండగా నాది రాలీ సైకిల్ (నంబర్ 078ఎ 29) డైనమోతో కూడా వున్నది ఎవరో తీసుకొనిపోయినారు. దానిని ఎవ్వరూ కొనకూడదు. తెచ్చి ఇచ్చినవారికి రూ 50/- లు బహుమతి యివ్వబడును.

-వి. మోహనరావు,
కర్టెం డిపో,
ఆనకట్టరోడ్డు,
రంగనాయకులపేట నెల్లూరు-1

## ఇల్లు అమ్మకం

నెల్లూరు కాపువీధిలోని గడ్డంవారి వీధిలో 14/399 నెంబరు పెంకుటిల్లు విక్రయించబడును. మొత్తం స్థలం 20 అంకణాలలో, కట్టబడి 15 అంకణాల ఇల్లు ఖాళీగావుంది. వివరములకు అదే యింటిలో సంప్రదించండి.

డాక్టర్ పి. సీతారామయ్య.

## కనుపించుటలేదు



యం. చంద్రశేఖర్ (15 సం.)

షుమారు 45 రోజులుగా కనుపించుటలేదు. ఈ పిల్లవాని ఆచూకితెలిపినగాని, తీసుకొని వచ్చినవారికిగాని తగినబహుమతి యివ్వబడును చంద్రశేఖర్! మీఅమ్మ దిగులు పడి వున్నది. నిన్ను ఎవ్వరు ఏమీఅనరు. ఎక్కడ వున్నది తెలియజేస్తే డబ్బుపంపుతాము.

పెనుగుపల్లి శ్రీనివాసులు
జమీన్‌రైతు - నెల్లూరు.




● ● ●

మా ఇంటి జ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో వెలిగే జ్యోతి, మా అభివృద్ధికారకులు, అనురాగంతో మమ్ములను తన గుండెలలో దాచుకున్న ప్రేమమయుడు

మా తండ్రి

శ్రీ మాగుంట రాఘవరెడ్డిగారి

తృతీయ వర్ధంతి

★

1-8-80 తేది శుక్రవారం పేడూరు గ్రామంలో జరుపబడును.
వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలులు.

-మాగుంట సుబ్బరామరెడ్డి అండ్ బ్రదర్స్ -సిద్దవరపు మధుసూదనరెడ్డి అల్లుడు


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore(AP)